క్లుప్తంగా

రామాలయానికి సోలార్ లైట్లు బహూకరణ


సోలార్ లైట్లు అందజేస్తున్న ఎల్‌ఐసీ ఏజెంట్లు

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారంలో గల రామాలయానికి ఎల్‌ఐసీ బ్రాంచ్ కోదాడ వారి సౌజన్యంతో రెండు సోలార్ లైట్లను ఎల్‌ఐసీ ఏజెంట్లు మంగళవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ఎల్‌ఐసీ ఏజెంట్లు గంగిరెడ్డి నాగిరెడ్డి, పల్లె వసంతరెడ్డి, గోపిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు చక్కెర వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ


కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రమేష్, క్రిబ్‌కో కంపెనీ ప్రతినిధులు

నడిగూడెం : మండలంలోని బృందావనపురంలో క్రిబ్‌కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు మంగళవారం నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్ చేతుల మీదుగా కుట్టు మిషన్లు అందజేశారు. అదే విధంగా గ్రామ పంచాయతీకి చెత్త కుండీలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, ఎంపీటీసీ గోలి సునీత, క్రిబ్‌కో మార్కెటింగ్ మేనేజర్ ఎస్.మునిరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ పి.నవీన్ కుమార్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నాయకుల సన్మానం


వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : ఉత్తమ కమిషనర్ అవార్డు అందుకున్న నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లును మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, నాయకులు జూలూరి అశోక్, కొణతం నాగిరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, సురేష్, నాగయ్య, నాగేశ్వర్ రావు, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా అబ్రహం

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన బాణాల అబ్రహంను టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి పాపయ్య మంగళవారం ఉత్వర్వులు జారీ చేశారు. ఆయన ఎంపిక పట్ల ఆ సంఘం మండల అధ్యక్షుడు బండారు గుర్వయ్య, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య


డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న ఎంఈఓ

నేరేడుచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పెంచికలదిన్న ప్రాథమిక పాఠశాలలో దాతలు తక్కెళ్లపాటి రవీంద్రనాథ్‌ఠాగూర్, మురికినూతల సైదులు, బుర్రి శేఖర్‌ల సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ సుంకరి వాణి, ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య, మండల నోడల్ అధికారి సత్యనారాయణరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్‌రావు, ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు శ్యాం ప్రసాద్, వీర్య, వెంకన్న, నాయకులు లచ్చయ్య, కోటేశ్వర్‌రావు ఉన్నారు.

సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించాలి

మునగాల : సమాజంలో సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించాలని తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరె.రామకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని విజయరాఘవపురంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకర సైదయ్య, ఉపాధ్యక్షుడిగా గుండు నర్సయ్య, కార్యదర్శిగా దొంగరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా దొంగరి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుంకరి పిచ్చయ్య, కోశాధికారిగా మొగిలిచర్ల రామయ్య, కార్యవర్గ సభ్యులుగా సుంకర రామస్వామి, గన్నా వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నట్లు ఆరె.రామకృష్ణారెడ్డి తెలిపారు.

గాంధీజీ పోరాటం మరువలేనిది


కోదాడఅర్బన్ : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ నాయకులు


హుజూర్‌నగర్ : నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

మునగాల : అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ చేసిన పోరాటం మరవలేనిదని వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మహాత్మాగాంధీ 76 వర్ధంతి వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత స్థానిక పద్మావతి మహిళా పార్క్‌లో గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ విగ్రహం ముందు నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ పీవీడీ.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చక్కా కిశోర్, వాసవీక్లబ్ మాజీ అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, సభ్యులు ఎల్‌వీ.ప్రసాద్, చిల్లంచర్ల బాబురావు, కందిబండ మంగేశ్వర రావు, విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

కోదాడఅర్బన్ : జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోదాడ వాసవీ క్లబ్ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని పాత ఎంపీపీ కార్యాలయంలో గల గాంధీ విగ్రహానికి క్లబ్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ కార్యదర్శి చిత్తలూరి భాస్కర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, చల్లా లక్ష్మీనర్సయ్య, జగన్‌ప్రసాద్, లోకేశ్వరరావు, శ్రీనివాసరావు, సతీష్‌బాబు, రమేష్, సాయి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలో మంగళవారం హుజూర్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ర్యాలీగా వచ్చి గాంధీ పార్క్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.నరసింహారావు, పి.లక్ష్మీనర్సింహారావు, వి.నాగేశ్వరరావు, మట్టయ్య, జి.రమేష్, బి.రామారావు, వి.రమేష్, ఈ.కోటేశ్వరరావు, వి.పద్మ, ఎ.లక్ష్మి, పి.అశోక్, జి.విద్యాసాగర్, ఆనంద్, పి.నర్సింహారావు, సత్యనారాయణ, చేపూరి అనంతరాములు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెంలోని గాంధీ పార్క్ ఆవరణలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి, వెంకన్న, విజయరామారావు, జలీల్, ఉపేందర్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల: పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జిల్లా చైర్మన్ బట్టు మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రమేష్, సభ్యులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, జిలకర రామస్వామి, గుండా సత్యనారాయణ, సూర్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రావు, శౌరి, విశ్వనాథ్, సైదులు, కోటేశ్వర్‌రావు, శ్రీలత, సత్యనారాయణ, నటరాజ్, ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, విజయ, ఉదమ్మ, అన్నపూర్ణమ్మ తదితరులు ఉన్నారు.


మునగాల : గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్యులు, వాసవీ క్లబ్ సభ్యులు


నడిగూడెం : మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నేరేడుచర్ల : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి


కోదాడరూరల్ : అడ్లూరులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడరూరల్ : కోదాడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుడిబండ, అడ్లూరు, ఎర్రవరం, మంగలితండా, రెడ్లకుంట గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

అనంతగిరి : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మండలంలోని గోండ్రియాల, లకారం, శాంతినగర్, మిట్యాతండా, తెల్లబండతండా, త్రిపురవరం, అమీనాబాద్ గ్రామాల్లో సీసీ రహదారులను ఆమె మంగళవారం ప్రారంభించారు. అదేవిధంగా అమీనాబాద్‌లో సీతారామచంద్రస్వామి దేవాలయం ముఖద్వార నిర్మాణానికి శంకుస్థాపన, త్రిపురవరంలో బస్‌షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ కొణతం ఉమ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి, పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సీతయ్య, బాబునాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి మాంత్రికుడు మంత్రి ఉత్తమ్


మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : అభివృద్ధి మాంత్రికుడు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. హుజూర్‌నగర్‌లోని సీతారామస్వామి గుట్ట వద్ద అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణానికి మంత్రి ఉత్తమ్ రూ.74.80 కోట్లు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక ఇందిరా సెంటర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తమ్ మంత్రిగా పేదల కోసం 2,160 గృహాలను నిర్మించి 80 శాతం పనులు పూర్తి చేశారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ గత 10 ఏళ్లుగా మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయలేక పోయిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్, సాముల శివారెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్, కస్తాల శ్రవణ్, కోతి సంపత్‌రెడ్డి, అజీజ్ పాషా, వై.గురవయ్య, జె.మల్లయ్య, గల్లా వెంకటేశ్వర్లు, సుబ్బ రాజు, ముక్కంటి, యడ్ల విజయ్, జ్ఞానయ్య, యోహాన్, రామరాజు, సైదులునాయక్, లచ్చుమల్ల నాగేశ్వరరావు, సైదా మేస్త్రి, వి.కృష్ణ, ఐల వెంకన్న, ముంశం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో 'న్యూ విజన్' విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ చాటిన విద్యార్థులతో డైరెక్టర్ కార్తీక్

కోదాడఅర్బన్ : మిర్యాలగూడలో లయన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగం (చెస్) పోటీల్లో కోదాడ పట్టణానికి చెందిన న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. కాగా మంగళవారం పాఠశాల డైరెక్టర్ కార్తీక్ విద్యార్థులను అభినందించారు. కాగా అండర్- 7 బాలికల విభాగంలో రుత్వికకు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి వేదశ్రీ, అండర్-7 బాలుర విభాగంలో వేదాంత్‌చౌదరి తృతీయ బహుమతి పొందినట్లు ఆయన తెలిపారు. అండర్- 9 బాలికల విభాగంలో భువన దీప్తి, అనన్య, వైభవి బంగారు పతకాలు పొందారు. అండర్-9 బాలుర విభాగంలో ధనవర్ధన్ బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. అండర్- 13 బాలుర విభాగంలో వశీకర్, సుషిత్, శ్రీవర్ధన్ బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు మరికొందరు విద్యార్థులు ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ షరీఫ్

కోదాడఅర్బన్ : కోదాడలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎండి సలీం షరీఫ్ బహుమతులు అందజేశారు. మండల టాపర్‌లుగా ప్రభుత్వ పాఠశాలల నుంచి కె.భవ్యశ్రీ, నల్లబండగూడెం, నజీమీన్ బాలికల ఉన్నత పాఠశాల నడిగూడెం, పాలవరం ఉన్నత పాఠశాల నుంచి టీ.ఈశ్వర్ నిలవగా ప్రైవేటు పాఠశాలల నుంచి వై.మోయిద్దీన్ తేజ విద్యాలయ, సిమ్రాత్‌భాను తేజ టాలెంట్ స్కూల్, వి.లికిత్‌సాయి తేజ విద్యాలయ విద్యార్థులు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వి.మీనాక్షి, మోటివేషన్ స్పీకర్ రాజశేఖర్, దశరథ ఫౌండేషన్ నిర్వాహకులు జి.రామదాసు, ఎస్.వెంకటరాజు, అరుంధతి, ప్రధానోపాధాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలి


గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం పాలేరు రిజర్వాయర్‌కు సాగర్ నీటిని విడుదల చేయటం సంతోషకరమని, అదేవిధంగా ఎండిపోతున్న పంటలను కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని అన్ని మేజర్ కాలువలకు నీరు విడుదల చేయాలని, ఎడమ కాల్వ పరిధిలోని అన్ని చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, ఎడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, పంగ సైదులు, మెండె లింగరాజు, అంబటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేద పాఠశాలను సందర్శించిన చల్లపల్లి సుబ్రహ్మణ్యం


మట్టపల్లి వేద పాఠశాలలో చల్లపల్లి సుబ్రహ్మణ్యంతో వేద విద్యార్థులు

మఠంపల్లి: మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలోని వేద పాఠశాలను విజయవాడకు చెందిన ప్రముఖ వేద విద్య ఘనపాఠి బ్రహ్మశ్రీ చల్లపల్లి సుబ్రమణ్యం మంగళవారం సందర్శించారు. ఈ సంవదర్భంగా వేద విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠాలు, మెళకువలు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేద విద్యను అభ్యసించడం ఎంతో సాహసంతో కూడుకున్నదని కఠోర నియమాలు, దీక్ష, పట్టుదలతో నేర్చుకుని ఘనమైన కీర్తి గడించడానికి ఎంతో ఉపయుక్తమవుతుందని అన్నారు. వేద ఉపాధ్యాయుడు ఫణిశర్మను అభినందించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఫణిభూషణమంగాచార్యులు, చెన్నూరు వాసుదేవరావు, ఫణిశర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందించడం అభినందనీయం


అల్పాహారం అందజేస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడఅర్బన్ : పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్ సమయంలో దాతలు అల్పాహారం అందించడం అభినందనీయమని ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణానికి చెందిన దాత మేళ్లచెర్వు కోటేశ్వరరావు రూ.12,000 ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషన్ స్పీకర్ సంధ్యారమణరెడ్డి రూ.6, 000ల విరాళాలతో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు బిస్కెట్స్, ఇతర పౌష్టికాహారాన్ని (అల్పాహారం) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దాతలను అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సన కోరారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని లింగగిరిలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చర్మంపై ఎర్రని, గోధుమ రంగులో స్పర్శ లేని మచ్చలు ఉంటే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదిస్తే బహుళ ఔషధ చికిత్సతో వ్యాధిని నయం చేస్తారని తెలిపారు. సూపర్‌వైజర్లు నూర్జహాన్‌బేగం, సీహెచ్ పద్మ, హెచ్ఎం పెనుగొండ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, అలివేలుమంగ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

మాజీ ఎంపీపీ ఇంటి ఎదుట ఆందోళన

భూ ఆక్రమణకు పాల్పడిందని నాయిబ్రాహ్మణుల ఆరోపణ

- గుడిబండ గ్రామంలో ఉద్రిక్తత
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు


ఆందోళనకారులతో మాట్లాడుతున్న తహసీల్దార్, సీఐలు


ఆందోళనకారులను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి ఇంటి ఎదుట గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణులు ఆందోళనకు దిగారు. వివరాలు.. మాజీ ఎంపీపీ కవిత గతంలో తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని గ్రామంలోని సర్వే నంబర్ 452లో గల 1 ఎకరం ఏడు గుంటల తమ భూమిని ఆక్రమించుకొని ఆ భూమిలో ఇంటిని నిర్మించుకున్నారని ఆరోపిస్తూ నాయీబ్రాహ్మణులు మంగళవారం ఉదయం కవిత ఇంటి గేటు తాళాన్ని పగులగొట్టేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన ఆమె వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో మాజీ ఎంపీపీపై దాడికి యత్నించగా ఆమెకు స్వల్పగాయాలు అయ్యాయి. అనంతరం వారు గేటు తాళం పగులగొట్టి ఇంటి ఎదుట టెంట్ వేసి ఆందోళన చేపట్టారు. అక్కడే వంటలు చేసుకునేందుకు ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ భూ పంచాయతీపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ చేస్తామని పోలీస్, రెవెన్యూ అధికారులు తెలిపారు. అయినా వారు ఆందోళన విరమించకపోవడంతో పోలీసులు టెంటును తొలగిస్తుండగా ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఓ యువకుడు పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులందరినీ పోలీసు జీపులో స్టేషన్‌కు తరలించే క్రమంలో ఇద్దరు మహిళలు స్పృహ తప్పిపడిపోయారు. కాగా, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్, పట్టణ సీఐలు రామకృష్ణారెడ్డి, రాము పర్యవేక్షణలో ఇద్దరు ఎస్‌ఐలు సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై మాజీ ఎంపీపీ కవిత రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సెక్షన్ 145 ఉత్తర్వులు జారీ

భూ పంచాయతీపై కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ 145 సెక్షన్ కింద ఆ ఇంటికి ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఇంటి వైపు ఇరువర్గాల వారు వెళ్లరాదని ఆ భూమికి సంబంధించిన పత్రాలను ఫిబ్రవరి 14 లోపు తమకు సమర్పించాలని ఆర్డీఓ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పలువురిపై కేసు నమోదు

గుడిబండలో మాజీ ఎంపీపీ చింత కవితపై దాడి చేసిన సంఘటనలో మంగళవారం పలువురిపై కేసు నమోదు చేసినట్లు కోదాడ రూరల్ పోలీసులు తెలిపారు. తన ఇంటి తాళాలు పగులగొట్టడమే కాకుండా అడ్డుకోబోయిన తనను దుర్భాషలాడుతూ దాడి చేసి చంపేందుకు యత్నించారని మాజీ ఎంపీపీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు మాధవరపు గోపాలంతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మా వద్ద భూమి పత్రాలు ఉన్నాయి : మాజీ ఎంపీపీ కవిత

ఇతరుల భూమిని ఆక్రమించుకోవాల్సిన అవసరం తమకు లేదని మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. ఘర్షణ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆ భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని ఆమె చూపించారు. కొందరు కావాలనే తమపై ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తూ దాడి చేసేందుకు ఉసిగొల్పుతున్నారని తెలిపారు. కక్షసాధింపు రాజకీయాలు మంచివికాదని ఆమె అన్నారు.

మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాలు అభివృద్ధి


సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ విజయసీతారాంరెడ్డి

గరిడేపల్లి : రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ విజయసీతారాంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కల్మలచెరువు గ్రామ పరిధిలోని గంగనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నట్టె విజయ్, బచ్చలకూరి మట్టయ్య, మీసాల యోహాన్, ప్రేమ్, నాగేష్, ఆరె కృష్ణరెడ్డి, బచ్చలకూరి కృష్ణప్రసాద్, సత్యనారాయణరెడ్డి, జానకయ్య, నర్సయ్య, బుచ్చిరెడ్డి, లింగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం : మండలంలోని సిరిపురంలో ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీ రహదారి నిర్మాణ పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు శెట్టి జ్యోతి, ఉప సర్పంచ్ శెట్టి సతీష్, మొక్క భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని వినతి

హుజూర్‌నగర్‌రూరల్ : ఇళ్లు లేని పేదలకు 120 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆ సంఘం నాయకులతో కలిసి మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ సుధారాణికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పలువురు పేదలకు ఇంటి స్థలం ఉన్నా ఇల్లు కట్టుకునే స్థోమత లేదని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీతారాంపురం వద్ద అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఆ సంఘం జిల్లా నాయకులు దుగ్గి బ్రహ్మం, మండల అధ్యక్షుడు తంగెళ్ల గోపరాజు, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, వీరస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

చిలుకూరు : కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వెంకటయ్య కోరారు. మంగళవారం చిలుకూరులో రైతు సంఘం డైరీని వారు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కౌలు రైతుల సంఘం సమావేశంలో మాట్లాడారు. బుధవారం హనుమకొండలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర సదస్సు జరగనుందని, కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కౌలు రైతులు కొండా వుంకయ్య, బాలెబోయిన సైదులు, రాధాకృష్ణ, కనకయ్య, శ్రీను, రాధాకృష్ణతదితరులు పాల్గొన్నారు.

నందకిషోర్‌కు సన్మానం


సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు

మోతె : ఫొటోగ్రఫీలో రాణిస్తున్న సిరికొండ గ్రామానికి చెందిన కాంపాటి నందకిషోర్‌ను మంగళవారం మోతె మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్ల లాలయ్య పాల్గొన్నారు.

బీజేపీవి మత రాజకీయాలు

హుజూర్‌నగర్ : దేశంలో బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో సీఐటీయూ సమావేశాన్ని ఆ సంఘం నాయకుడు ఎం.రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం మోదీ దేశాన్ని మత ప్రాతిపదికన చీల్చి మూడవసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసి కార్మిక హక్కులను బీజేపీ కాలరాసే పని చేస్తుందన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే పారిశ్రామిక, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు శీలం శ్రీనువాస్, కె.వెంకటనారాయణ, చెరుకు యాకలక్ష్మి, వట్టెపు సైదులు, అనంత ప్రకాశ్, కృష్ణ, రామూర్తి, స్వరాజ్యం, సైదులు, సోమన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.